# జీవిత చరిత్ర

1. ‘బయోగ్రఫీ’ అనే ఆంగ్ల పదానికి సమానార్థకమైన తెలుగు పదం?

జ. జీవిత చరిత్ర

2. వివిధ రంగాల్లో ప్రముఖులైన వారి జీవితాలను గురించి రాసే గ్రంథాలను ఏమంటారు?

జ. జీవిత చరిత్ర

3. ఒకరి జీవితం గురించి మరొకరు రాసేది?

జ. జీవిత చరిత్ర

4. తెలుగు సాహిత్యంలో జీవిత చరిత్ర రచనకు నేనే ఆద్యుడిని అన్నదెవరు?

జ. కందుకూరి వీరేశలింగం పంతులు

5. కందుకూరి రాసిన జీవిత చరిత్రలు?

జ. విక్టోరియా రాణి, జీసస్ క్రీస్తు

6. గౌతమ బుద్ధుడు, గురునానక్, గురు గోవిందసింగ్ జీవిత చరిత్రలు రాసిందెవరు?

జ. చిలకమర్తి లక్ష్మీ నరసింహం

7. నేతాజీ, బాపూజీ, ఏసుక్రీస్తు జీవిత చరిత్రలను పద్య రూపంలో రాసిందెవరు?

జ. గుర్రం జాషువా

8. సి.పి. బ్రౌను జీవిత చరిత్రను రాసింది?

జ. కొత్తపల్లి వీరభద్రరావు

9. అనేక మంది జీవిత చరిత్రలను రాసిందెవరు?

జ. గొర్రెపాటి వెంకట సుబ్బయ్య

SAKSHI

# స్వీయ చరిత్ర లేదా ఆత్మకథ

10. తనను గురించి తాను రాసుకున్న కథను ఏమంటారు?

జ. ఆత్మకథ లేదా స్వీయ చరిత్ర

11 తెలుగులో తొలి స్వీయ చరిత్ర రచయిత ఎవరు?

జ. కందుకూరి

## ప్రముఖుల స్వీయ చరిత్రలు

12. తిరుపతి వేంకట కవులు స్వీయ చరిత్ర?

జ. జాతకచర్య

13. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి స్వీయ చరిత్ర?

జ. అనుభవాలు – జ్ఞాపకాలు

14. గుర్రం జాషువ స్వీయ చరిత్ర?

జ. నా కథ(పద్యంలో)

15. శ్రీశ్రీ స్వీయ చరిత్ర?

జ. అనంతం

16. బోయి భీమన్న స్వీయ చరిత్ర?

జ. పాలేరు నుంచి పద్మశ్రీ దాకా

17. తాపీ ధర్మారావు స్వీయ చరిత్ర?

జ. రాలూ – రప్పలు

18. దాశరథి రంగాచార్యులు స్వీయ చరిత్ర?

జ. జీవనయానం

19. దర్శి చెంచయ్య స్వీయ చరిత్ర?

జ. నేనూ– నాదేశం

20. భానుమతి స్వీయ చరిత్ర?

జ. నాలో నేను

21. దాశరథి కృష్ణమాచార్యులు స్వీయ చరిత్ర?

జ. యాత్రా స్మృతి

SAKSHI

22. తుమ్మల సీతారామ మూర్తి స్వీయ చరిత్ర?

జ. నా కథలు (పద్యంలో)

## లేఖా సాహిత్యం

23. తెలుగులో అనేక లేఖల్ని మొట్టమొదటగా సేకరించిందెవరు?

జ. సి.పి. బ్రౌన్

24. వసంత లేఖలు ఎవరివి?

జ. వంగూరి సుబ్బారావు

25. శారద లేఖలు ఎవరివి?

జ. కనుపర్తి వరలక్ష్మమ్మ

26. తెలుగు లేఖా సాహిత్యానికి చక్కని గౌరవాన్ని తెచ్చిన తొలి రచయిత్రి?

జ. కనుపర్తి వరలక్ష్మమ్మ

27. శారద లేఖలు ఏ పత్రికలో రాశారు?

జ. గృహలక్ష్మి

28. అక్కిరాజు రామాపతిరావు ఎవరి పేర లేఖలు ప్రచురించాడు?

జ. కందుకూరి వీరేశలింగం డైరీలు – లేఖలు

29. ప్రేమ లేఖలు ఎవరివి?

జ. చలం

30. పోస్టు చేయని ఉత్తరాలు ఎవరివి?

జ. గోపీచంద్

SAKSHI